అద్దంకిలో జన ప్రభంజనం


అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి నామినేషన్ కోసం తరలి వచ్చిన అశేష జనం

- వేడుకగా అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి నామినేషన్
- స్వచ్ఛందంగా వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

అద్దంకి: వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి నామినేషన్ ర్యాలీ జనప్ర భంజనాన్ని తలపించింది. నామినేషన్ అనగానే ఉదయం నుంచే నియోజకవర్గంలోని 105 గ్రామాల నుంచి స్వచ్ఛందంగా నాయకులు, కార్య కర్తలు అభిమానులు అద్దంకి చేరుకున్నారు. ప్రతి వారి చేతిలో ఒక జెండా తలకు టోపీతో దర్శనం ఇచ్చారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా చేతిలో జెండాతో జై జగన్..జై హనిమిరడ్డి నినాదం తో మహిళలు, యువత, వృద్ధులు సైతం ర్యాలీలో పాల్గొన్నారు. శింగరకొండలో పూజల అనంతరం వైఎస్సార్ సీపీ కార్యాలయం దగ్గర నుంచి ప్రారం భమైన ర్యాలీ రాష్ట్రీయ రహదారిలో జన ప్రభంజ నంతో కిక్కిరిసిపోయింది. ర్యాలీకి ముందే భవాని కూడలి వద్దకు చేరుకున్న నాయకులు, కార్యకర్తలు బైకుపై విన్యాసాలుతోపాటు, వాహనాలపై ఎక్కి భారీ జెండాలను ప్రదర్శించారు. అదే సెంటరులో నిలుచున్న కొందరు మాట్లాడుతూ ఈసారి వైఎస్సార్ సీపీదే విజయం అని మాట్లాడుకున్నారు. దాంతో ఇక అద్దంకిలో హనిమిరెడ్డి గెలుపు ఖాయమనే మాటను ప్రతి ఒక్కరి నోటా వినిపిం చింది. కార్యక్రమంలో బాపట్ల ఎంపీ నందిగం సరేష్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ వైవీ భద్రా రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న హనిమిరెడ్డి


హనిమిరెడ్డి కోసం ఎదురు చూస్తున్న ప్రజలు

క్లుప్తంగా

హనిమిరెడ్డి నామినేషన్‌కు తరలిన నేతలు


వైదన నుంచి భారీగా వెళ్తున్న నేతలు

బల్లికురవ: అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సోమవారం బల్లికురవ మండ లంలోని 21 గ్రామ పంచాయతీలు,13 శివారు గ్రామాల నుంచి కార్యకర్తలు, అభిమానులు, నేతలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజలు భారీగా తరలివెళ్లారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ సురేష్, జెడ్పీటీసీ చింతల అంజలి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లిఅంజనీ ప్రసాదరెడ్డి, వల్లాపల్లి, కొమ్మినేని వారిపాలెం, సొసైటీల అధ్యక్షులు మంచ్యాల శ్రీనివాసరెడ్డి, దర్శి రామకృష్ణయ్య, మహిళా అధ్యక్షురాలు నాగిపోగు దయమ్మ, సర్పంచ్ ఎంపీటీసీలు, గ్రామాల వారీగా స్వచ్ఛందంగా ర్యాలీగా తరలి వెళ్లి నామినేషన్ ప్రక్రియలో పాల్గొని హనిమిరెడ్డి విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి


ఉద్యోగులకు సూచనలిస్తున్న ఆర్‌ఓజీ రవీందర్

పర్చూరు (చినగంజాం): ఉద్యోగులు, ఉపా ధ్యాయులు, డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని ఆర్‌ఓ జీ రవీందర్ సూచించారు. పర్చూరు తహసీల్దార్ కార్యాలయంలో అత్యవసర సర్వీస్ ఉద్యో గులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయ కులతో ఆర్‌ఓ రవీందర్ సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చిందన్నారు. దేశంలో నియోజకవర్గంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు తప్పకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకో వాలని తెలిపారు. జిల్లాస్థాయిలో అన్ని శాఖ లకు నోడల్ అధికారులను నియమించారని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫారం-12 పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఓలు సుబ్బయ్య, మెహెర్‌బాబు, ఫణీం ద్రబాబు, ఎం ప్రమీల, కే సంధ్యశ్రీ, ఎన్‌జీఓ సంఘం నాయకులు, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు వివిధ శాఖల నాయకులు, ప్రతిని ధులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 120 కుటుంబాలు చేరిక

- కరణం వెంకటేష్‌కు జైకొట్టిన వాడరేవు మత్స్యకారులు

చీరాల టౌన్: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుంటాం.. సముద్ర తీర ప్రాంతాన్ని అబివృద్ధి చేసుకునేందుకు తామంతా తమ పూర్తి మద్దతును ఇస్తున్నామంటూ వాడరేవుకు చెందిన ప్రజలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వాడరేవు పంచాయితీ టీడీపీ నుంచి సుమారు 260 కుటుంబాలు వైఎ స్సార్ సీపీలో వెంకటేష్ సమక్షంలో చేరారు. అనం తరం వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెం కటేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది బడుగు, బలహీ నవర్గాల ప్రజలు లబ్ధి పొందారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అం దరి మన్ననలను పొందారని గంగపుత్రలను అన్నీ విధాలుగా ఆదుకున్నారన్నారు. వేట విరామ సమ యంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా భృతిని కల్పించారన్నారు. మత్స్యకారులకు అం డగా నిలిచిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభు త్వమని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరువ అయ్యాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందరికి కొనసాగా లంటే మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. రానున్న ఎన్ని కల్లో వైఎస్సార్ సీపీ జెండాను చీరాలలో ఎగురవే యాలన్నారు. అందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పిక్కి నారాయణ, పెంటయ్య, రాజు, తాతారావు, అప్పలరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలి

కారంచేడు: వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ నామినేషన్‌కు కారంచేడు మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మం గళవారం ఉదయం 8 గంటల నుంచి చీరాలలోని ఆయన క్యాంపు కార్యాలయం నుంచి భారీ ఊరేగిం పుతో బాలాజీ వస్తారన్నారు. కారంచేడు చర్చి సెంటర్ వద్ద నుంచి సుమారు 1000 ద్విచక్ర వాహనాలు, 200 ట్రాక్టర్లు, 200 కార్లు, ఆటోలలో సుమారు 5వేల మం దికి పైగా కార్యకర్తలు తరలించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు

మేదరమెట్ల: రాంగ్‌రూట్‌లో వస్తున్న కారును మోటారు బైకు ఢీ కొన్న ఘటన మేదరమెట్ల పైలాన్ వద్ద సోమవారం ఉదయం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు ఒంగోలు వైపు నుంచి మాచ ర్లకు వెళ్తున్న కారు పైలాన్ వద్ద డైవర్షన్ తీసుకో వాల్సి ఉంది. కాగా ముందుకు పోయిన కారు తిరిగి రాంగ్‌రూట్‌లో వస్తోంది. ఈక్రమంలో సింగరాయ కొండ నుంచి విజయవాడకు వెళ్తున్న బైకు కారును ఢీ కొంది. ఈప్రమాదంలో బైకు నడుపుతున్న సాయికుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మేదర మెట్ల పోలీసులు 108 వాహనంలో గాయపడిన వ్యక్తిని ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


ప్రమాదంలో బైకును ఢీకొన్న కారు

ఓటు హక్కు మాత్రమే కాదు.. మన బాధ్యత

జే.పంగులూరు: ఓటు హక్కు మాత్రమే కాదు అది మన బాధ్యత అని కళాజాత కళాకారులు తెలి పారు. మండల పరిధిలోని పంగులూరు వేణుగో పాలస్వామి దేవాలయ సమీపంలో ఓటు హక్కు వినియోగంపై కళాకారులు ఆధ్వర్యంలో అవగా హన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కళాకా రులు పాటల రూపంలో కళాకారులు ఓటు హక్కు ప్రాముఖ్యతను గురించి వివరించారు. ప్రలో భాలకు లోను కావద్దని, ఓటు వేయడం మరువద్ద ని, మీ చేతిలో ఓటు అనే ఆయుధం ఉంది, దానితో సరైన అభ్యర్థిని ఎన్నుకోండి అని వివరిం చారు. కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమిది


అసెంబ్లీ అభ్యర్థి బాలాజీని కలిసి మద్దతు ప్రకటించిన చినగంజాం మండల నాయకులు

- పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

పర్చూరు (చినగంజాం): రాష్ట్రంలో బడుగు, బల హీన వర్గాల కోసం నవరత్నాలను ప్రవేశ పెట్టి ప్రజలను ఆదుకున్న ఘనత ఒక్క సీఎం జగన్ మోహన్‌రెడ్డిదే అని పర్చూరు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ పేర్కొన్నారు. సోమవారం పలువురు టీడీపీ నాయకులు వైఎ స్సార్ సీపీలోకి చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. వారితో పాటు నియోజకవర్గ పరిధిలో పలువురు నాయకులు ఆయనను కలిశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేసిన జగనన్నను మళ్లీ ముఖ్యమం త్రిని చేసుకోవాల్సిన అవసరం మనందరిపై ఉంద ని, పర్చూరులో తనకు, బాపట్ల పార్లమెంట్‌లో నం దిగం సురేష్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించా లని, వైఎస్ జగన్‌మోహనరెడ్డిని తిరిగి ముఖ్యమం త్రిని చేసుకోవాలని అన్నారు. చినగంజాం మం డలం నుంచి మండల సర్పంచ్‌ల సంఘం అధ్య క్షుడు ఆసోది బ్రహ్మనందరెడ్డి ఆధ్వర్యంలో మోటు పల్లి పంచాయతీ అడివీధిపాలెం గ్రామానికి చెందిన దైవాల రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి వంటి సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి తమ పూర్తి మద్దతు తెలిపారు. పార్టీ గెలుపు కోసం తమ గ్రామాలలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవదాస్, వినోద్, జీవన్, పల్లెపాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఆయా గ్రామాల నుంచి పలువురు సీనియర్ నాయకులు యడం బాలాజీని కలిసి తమ మద్దతు తెలియజేశారు.


అసెంబ్లీ అభ్యర్థి బాలాజీని కలిసిన ఇంకొల్లు మండల నాయకులు

పోస్టల్ బ్యాలెట్‌కు 26 చివరి తేదీ

చీరాల టౌన్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఎన్నికల విధులకు నియమిం చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులైన రైల్వే, పోస్టల్, విద్యుత్, బీఎస్ఎన్ఎల్, ఫైర్, ఆరోగ్య శాఖ, ఆలిండియా రేడియా, దూరదర్శన్, విమా నయాన, అత్యవసర సర్వీసుల్లో పనిచేసే ఉద్యో గులు పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ఈనెల 26లోగా దరఖాస్తులు అందించాలని నియోజకవర్గ ఆర్వో జి.సూర్యనారాయణరెడ్డి సోమవారం తెలిపారు. ప్రతి ఉద్యోగి ఓటును బాధ్యతగా ఉపయోగిం చుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కావాల్సిన ఉద్యోగులు ఫారం 12, ఫారం 12-డీలను తగిన ధ్రువీకరణ పత్రాలను జత చేసి పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ఉద్యోగుల వివరాలతో అందజే యాలని ఆర్వో సూచించారు.

పదిలో సత్తాచాటిన ప్రభుత్వ విద్యార్థులు


ఎం శ్యామల 577 | షేక్ నస్రత్ 579 | షేక్ గౌస్‌బాషా 578 | కే.మనీషా 574 | జి జాహ్నవి 576 | జి చంద్రిక 576 | భానుప్రకాష్ 588 | ఎస్.అక్షయశ్రీ 590 | సాలేహా 590


ఏ హరిప్రియ 589 | పీ ప్రేమ్‌సాయి 574 | జీ భాగ్యలక్ష్మి 583 | గొల్లమూడి మౌనిక, 583

సంతమాగులూరు (అద్దంకి)/అద్దంకి రూరల్/ మేదరమెట్ల/జే.పంగులూరు/బల్లికురవ: నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యార్థులు కార్పొరేట్‌కు దీటుగా రాణిస్తున్నారు. సోమవారం విడుదలైన పది ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థులు సత్తా చాటారు. సంతమాగులూరు మండలంలో మొత్తం 475 మంది పరీక్షలు రాయగా వారిలో 443 మంది ఉతీర్ణలయ్యారు. మక్కెనవారిపాలెం పాఠశాలకు చెందిన టీ వైశాన్వి 565 మార్కులు, ఇదే పాఠశాలకు చెందిన ఎం సూర్య నారాయణ 572 మార్కులు, కేజీబీవీ విద్యార్థిని లక్కెపోగు ప్రశస్తి 558 మార్కులు సాధించారు.

- కొరిశపాడు మండలంలో మొత్తం 449 మంది పరీక్షలు వ్రాయగా వారిలో 406 మంది ఉత్తీర్ణత సాధించారు. దైవాలరావూరు జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. రావినూతల జిల్లా పరిషత్ పాఠ శాల విద్యార్థిని కే.మనీషా 574, మేదరమెట్ల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని యూ ఉమామహేశ్వరి 572 మార్కులు సాధించారు.

బల్లికురవ: పదో తరగతి ఫలితాల్లో మండలం లోని 8 ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ గురుకుల బాలికల విద్యాలయంలో విద్యార్థులు అత్యధిక మార్కుల కై వసంతో సత్తాచాటినట్లు ఎంఈవో 1,2 లు వస్త్రం నాయక్, రమేష్‌బాబు తెలిపారు.

- జే.పంగులూరు మండలంలో 379 మంది పరీ క్షలు రాయగా 370 మంది విద్యార్థులు ఉతీర్ణులై అత్యధిక మార్కులతో రికార్డు సృష్టించారు. పంగులూరు జిల్లా పరిషత్‌లో పూల నాగప్రణతి 585, చందలూరులో జి జాహ్నవి, జి చంద్రికలు 576 మార్కులు సాధించారు.
- అద్దంకి మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్‌వీ. పార్థవశాయి 577, అద్దంకి ప్రకాశం బాలి కల ఉన్నత పాఠశాల విద్యార్థిని పీ. పూజితాంజలి 571 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది.

ఇంకొల్లు(చినగంజాం)/కారంచేడు/ యద్దనపూడి/మార్టూరు: ఇంకొల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 94 మంది పరీక్షకు హాజరు కాగా 75 మంది ఉత్తీర్ణులయ్యారు. 556 మార్కులతో జీ అఖిల్ కుమార్, పావులూరు జెడ్పీలో ప్రభాత్ కుమార్ , 558 మార్కులు సాధించారు.

- పర్చూరు మండలంలోని చెరుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సయ్యద్ నజ్మా 586 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా షేక్ ఇక్రా 584 మార్కులు సాధించి రెండో స్థానాన్ని సాధిం చుకుంది. పరీక్ష రాసిన 68 మంది విద్యార్థులలో 61 మంది ఉత్తీర్ణులైనట్లు హెచ్ఎం సుబ్బారావు తెలిపారు. నాగులపాలెంలోని బాలికల గురుకుల పాఠశాలలో జీ భాగ్యలక్ష్మి, వై నిరీక్షణ 583 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు.
- కారంచేడు మండలం యర్రంవారిపాలెం గ్రామానికి చెందిన షేక్ నేష్మ 579 మార్కులు, స్వర్ణ హైస్కూల్ నుండి బీ ప్రియవర్ధిని 562 మార్కులు, ఏ గౌతమి 559 మార్కులు సాధించారు.
- చినగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మొత్తం 122 మంది విద్యార్థులకు గాను 115 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల 94 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పాఠ శాల ప్రథమం, 574 మార్కులు సాధించి కసుకుర్తి లక్ష్మీ దీపక్ ద్వితీయ స్థానం, 564 మార్కులు సాధించి మాచ వరపు సుమలత,కావూరి వెం కట తేజా రెడ్డి తృతీయ స్థానం సాధించారు. తెలుగు మీడియం లో 535 మార్కులు సాధించి దోనే వెంకట విజయకుమార్ రెడ్డి ప్రథమం, 526 మార్కులు సాధించి దాసరి ప్రవీణ్‌కుమార్ ద్వితీయ, ముతకని రసజ్ఞ తృతీయ స్థానం సాధిం చారు. వీరికి పాఠశాల డీ రత్నకుమారి, ఉపా ధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థికి 588 మార్కులు

చీరాల టౌన్: పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితా లతో ప్రతిభ కనబరిచారు. సోమవారం విడుదల చేసిన పది పరీక్ష ఫలితాల్లో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి భువనగిరి భానుప్రకాష్ 588 మార్కులతో మొదటిస్థానంలో నిలిచారు. చీరాల కేజీబీవీలో షేక్ మోతీ 583 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. విజ్ఞాన భారతీ హైస్కూలో బి.నాగభానుశ్రీ 592 మార్కులు సాధించారు. చీరాల సందీప్ స్కూల్‌లో సాలేహా, అక్షయశ్రీ 590 మార్కులు సాధించడంతో స్కూల్ ప్రిన్సి పాల్ వై.అనంతలక్ష్మీ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. గౌతమీ స్కూల్ విద్యార్థిని ఎ.హరి ప్రియ 589 మార్కులు సాధించిందని స్కూల్ డైరె క్టర్ ముట్టి వెంకటేశ్వర్లు తెలిపారు.

- వేటపాలెం మండలం పరిదిలో పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 74 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరు కాగా 71 మంది ఉత్తీర్ణత సాధించారు. వీ చేతన్ 567, వేటపాలెం జెడ్పీ బాలికల పాఠశాలలో ప్రేమ్ సాయి 574, కొత్తపేట జెడ్పీలో పి హేమ లక్ష్మీ 560 మార్కులు సాధించారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా


అసెంబ్లీ అభ్యర్థి బాలాజీని కలిసిన నూతలపాడు వలంటీర్లు


కారంచేడులో రాజీనామాల అనంతరం జేసీఎస్ కన్వీనర్‌తో వలంటీర్లు


చెరుకూరులో గ్రామ కార్యదర్శికి రాజీనామా లేఖను ఇస్తున్న వలంటీర్లు

పర్చూరు (చినగంజాం): మహాకూటమి విమర్శలకు నిరసనగా వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. పర్చూరు మండలంలోని నూతలపాడు గ్రామంలో 15 మంది గ్రామ వలంటీర్‌లు సోమవారం రాజీనామా చేశారు. పంచాయతీ సర్పంచ్ చిన్నయ్య, ఉప సర్పంచ్ వీ బ్రహ్మారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ యర్రం వెంకటరెడ్డి, మాజీ పర్చూరు యార్డ్ చైర్మన్ పోలూరి శివారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి హరిప్రసాద్‌కు రాజీనామా లేఖలు అందజే శారు. చెరుకూరు గ్రామానికి చెందిన 23 మంది కార్య దర్శి సత్యనారాయణకు అందజేశారు. దేవరపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు వలంటీర్‌లు వారి పద వులకు గ్రామ ఉప సర్పంచ్ తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో రాజీనామా చేశారు. చినగంజాం 1 సచి వాలయంనకు చెందిన ఐదుగురు, మోటుపల్లిలో ఒకరు రాజీనామాలను ఎంపీడీఓ యూబీ వరప్రసా ద్‌కు అందజేశారు. రాజుబంగారు పాలెంలో 10 మంది రాజీనామాలను మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మున్నం వెంకట నాగేశ్వరరెడ్డి, దేవరకొండ భూలక్ష్మి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో వారు తమ రాజీనామాలను కార్యదర్శి సునీతకు అంద జేశారు. అనంతరం చీరాల పార్టీ కార్యాలయంలో పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీని మర్యాద పూర్వకంగా కలిశారు.

కారంచేడు: వైఎస్సార్ సీపీ గెలుపు కోసం.. మళ్ల మా నాయకుడు జగనన్నను సీఎంగా చూడాలనే ఆశతోనే మాకు అడ్డుగా ఉన్న వలంటీర్ల సేవలకు రాజీ నామా చేస్తున్నామని మండలంలోని కుంకలమర్రు, కారంచేడు, ఆదిపూడి గ్రామాలకు చెందిన వలంటీర్లు స్పష్టం చేశారు. సోమవారం పైరెండు గ్రామాలకు చెం దిన 59 మంది గ్రామ సచివాలయ వలంటీర్లు తమ రాజీనామాలు ఆయా గ్రామ పంచాయతీ కార్యద ర్శులకు అందించారు. మండల కేంద్రమైన కారంచే డులో జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాం త్‌బాబు, యార్లగడ్డ పాపారావుల ఆధ్వర్యంలో తమ రాజీనామాలు సమర్పించారు. ఆదిపూడి గ్రామంలోని వలంటీర్లు గ్రామ సర్పంచ్ నాదెండ్ల నాగరాజు, దేవగిరి వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో 10 మంది వలంటీర్లు రాజీనామాలు సమర్పించారు. మండలంలోని కుంకల మర్రు గ్రామానికి చెందిన 24 మంది వలంటీర్లు పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో తమ రాజీనామాలు సమర్పించారు.

ఘనంగా భోగమల్లేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ

యద్దనపూడి: మండలంలోని అనంతవరం గ్రామంలోని గంగా పార్వతీ సమేత భోగమల్లేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10.48 నిముషాలకు ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం వేదమంత్రోచ్చరణలు, సుమంగళ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య శిఖరకలశ, జీవధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా స్వర్ణయంత్ర, విగ్రహ, శిఖర స్థాపనలు, కళాన్యాసం, కుంభనివేదన, కూష్మాండచ్ఛే ధన, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్ఠ అనంతరం స్వామివారి దివ్యమంగళ స్వరూ పాన్ని చూసిన భక్తులు భక్తిపారవశ్యంతో మునిగి పోయారు. యాజ్ఞికులు కారంచేటి వెంకట పిచ్చయ్యశా స్త్రి బృందం, అర్చకులు తుర్లపాటి భూపతయ్య, మస్తా న్‌రావు పరివేక్షణలో హోమాలు, పూజాక్రతువులను శా స్త్రోకంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.


ప్రత్యేక అలంకరణలో స్వామివారు


ధ్వజస్తంభ ప్రతిష్ఠ చేస్తున్న భక్తులు